# మూడు చేపల కథ



అనగనగా ఒక చెరువులో మూడు చేపలు ఉండేవి. సరే ఒక రోజు , ఒక దగ్గర సమావేశమయ్యి " అయ్యో - ఈ యేడాది ఇప్పటివరకు వానలు పడలేదు. మన చెరువులో నీళ్ళు ఏమో తగ్గిపోతున్నాయి. ఇవ్వాళ్ళే కొంత మంది జాలరులు వచ్చి, ఇంకో పది రోజుల్లో నీళ్ళు అన్నీ ఇంకిపోతాయి, అప్పుడు వచ్చి ఈ చేపలన్నిటిని వల వేసి తీసుకుని పోదాము అని మాట్లాడుకుంటున్నారు. మనము వేరే దారి వెతుక్కోవాలి" అని మాట్లాడుకుంటూండగా, మొదటి చేప - ఇక్కడికి దగ్గరలో ఇంకో పెద్ద చెరువు ఉంది, మనము అందరము అక్కడికి వెళ్ళిపోదాము అని అనగానే , రెండవ చేప - " సర్లే ఆ జాలరులు వచ్చినప్పుడు కదా మనకి అపాయం, అప్పటిదాకా ఖంగారు పడనక్కరలేదు" అని ఊరుకుంది.

మూడవ చేప ఏమో అసలు ఇవి అన్నీ పట్టించుకోవలసిన అవసరం లేదు అని చక్కా పోయింది.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

సరే మన మొదటి చేప ఆరోజు రాత్రి, నెమ్మదిగా దొర్లుకుంటూ పక్కనే కొద్ది దూరంలో ఉన్న పెద్ద చెరువులోకి వెళ్ళిపోయింది. అలా కొన్ని రోజులు గడిచాయి.నీళ్ళు ఏమో ఇంకిపోవటం మొదలు కాగానే జాలరులు వల అవీ తీసుకుని వచ్చారు. వీళ్ళని చూసిన రెండవ చేప కొంచెం బుద్ధిమంతురాలు అవ్వటం వల్ల, ఖంగారు పడకుండా ఉపాయం ఆలోచించి చచ్చిన దానిలాగా పడుకుంది...అప్పుడు జాలరులు ఈ చచ్చిపోయిన చేప మనకి ఎందుకు అని దూరం విసిరేసారు.ఆ విసరటం విసరటం మన రెండవ చేప పోయి పక్కనే ఉన్న పెద్ద చెరువులో పడి మొత్తానికి ప్రాణాపాయం తప్పించుకుంది.

ఇక మూడవ చేప, వలలో పడగానే గిజ గిజ గింజుకుంటూ మన జాలరుల కంట్లో పడింది. అహో ఇంత పెద్ద చేప భలేగా దొరింకింది అని పట్టుకుని పోయి వండుకుని తినేసారు.

## చూసారా పిల్లలూ మరి ఈ కథలో నీతి ఏమిటి ?

**మొదటగా ముందుచూపు ఉండాలి. లేదా, అపాయం వచ్చినప్పుడు ఉపాయం ఆలోచించగలిగి తప్పించుకునే తెలివి ఉండాలి. లేకపోతే మూడవ చేప లాగా మన పని కూడా హరీ అన్న మాట.**

**Keywords: telugu lO china pillala rachanalu, telugulO chinna pillala neeti kathalu, neethi kadhalu, telugulO jataka kathalu , telugu short stories**

**www.maganti.org**
**Vamsi M Maganti**
**contact@maganti.org**



PDF created with pdfFactory trial version www.pdffactory.com